క్లుప్తంగా

పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజలకు హాజరైన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్‌: పట్టణంలోని శ్రీరాములపల్లిలో ముదిరాజ్‌ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లిని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ముదిరాజ్‌ కులస్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పలు రకాల నైవేద్యం సమర్పించారు. మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ ముత్యం సునీత, బీఆర్‌ఎస్‌ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, కౌన్సిలర్‌ పసేడ్ల మమత, నాయకులు సంపత్‌ పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం


విరాళం అందజేస్తున్న డాక్టర్‌ వెంకటేశ్వర్లు

కమాన్‌పూర్‌: మండల కేంద్రంలోని శ్రీఆదివరాహస్వామి ఆలయ అభివృద్ధి కోసం పెద్దపల్లి పట్టణానికి చెందిన డాక్టర్‌ వెంకటేశ్వర్లు శుక్రవారం రూ.30వేల విరాళం అందజేశారు. విరాళం అందజేసిన వెంకటేశ్వర్లును ఆలయ కమిటీ చైర్మన్‌ ఇనగంటి ప్రేమలత, లయన్స్‌ క్లబ్‌ డైరెక్టర్లు రామారావు, శంకర్‌గౌడ్‌, భాస్కర్‌రావు, కిషన్‌రెడ్డి, దామోదర్‌, విజయ్‌కుమార్‌ సన్మానించారు.

పోస్టర్‌ ఆవిష్కరణ

రామగుండం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో 4, 5వ తేదీల్లో నిర్వహించనున్న పీవైఎల్‌ 8వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్‌ కూడలిలో ఆవిష్కరించారు. పీవైఎల్‌ జిల్లా నాయకుడు మేర్గు చంద్రయ్య, తిరుపతి, సతీశ్‌, బాబు, జావీద్‌, సుకాంత్‌ పాల్గొన్నారు.

టీబీ గుర్తింపు శిబిరం


మాట్లాడుతున్న వైద్యాధికారి అనుదీప్‌

ధర్మారం: మండలంలోని నంది మేడారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి అనుదీప్‌ ఆధ్వర్యంలో శుక్రవారం దొంగతుర్తి, ఖిలావనపర్తి గ్రామాల్లో టీబీ వ్యాధి గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దగ్గు, జ్వరంతో బాధపడుతున్న వయోవృద్ధులకు సంబంధించిన తెమడ పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి అనుదీప్‌ మాట్లాడుతూ వైద్య పరీక్షలకు సైతం ఆరోగ్యం సహకరించని వృద్ధుల కోసం తెమడ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యాధిగ్రస్తుల ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పల్లె దవఖాన వైద్యాధికారి హిమబిందు, పెద్దపల్లి టీబీ యూనిట్‌ ట్రీట్‌మెంట్‌ సూపర్‌వైజర్‌ తిరుపతి, ల్యాబ్‌ సూపర్‌వైజర్‌ సంపత్‌, ఏఎన్‌ఎంలు, ఊర్మిళ, రాజేశ్వరి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నగదు రికవరీ చేయాలి


ప్రజావేదికలో పాల్గొన్న పీడీ శ్రీధర్‌

కమాన్‌పూర్‌(రామగిరి): మండలంలోని 17 గ్రామాల్లో రూ.1.24లక్షలు దుర్వినియోగం అయ్యాయని, వాటిని రికవరీ చేయాలని పీడీ శ్రీధర్‌ ఆదేశించారు. రామగిరి మండలం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 17 గ్రామాల్లో 01-11-2020 నుంచి 31-03-2023 వరకు జరిగిన ఉపాధిహామీ పనులపై కొన్నిరోజులుగా సిబ్బంది సామాజిక తనిఖీ నిర్వహించి నివేదికను అధికారులకు అందజేశారు. నివేదిక ప్రకారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రజావేదిక నిర్వహించగా 17 గ్రామాల్లో రూ.1.24లక్షలు దుర్వినియోగం అయ్యాయని, వాటిని రికవరీ చేయాలని పీడీ సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క, ఏపీడీ సత్యనారాయణ, కొమురయ్య, ఉపేందర్‌, గణేశ్‌, నరేందర్‌, భగవంతరావు, శరత్‌కుమార్‌, ఎంపీడీవో రమేశ్‌ పాల్గొన్నారు.

స్పోర్ట్స్‌ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కాల్వశ్రీరాంపూర్‌: కరీంనగర్‌, హకీంపేట్‌, ఆదిలాబాద్‌ జిల్లాల్లో నిర్వహిస్తున్న స్పోర్ట్స్‌ స్కూల్‌లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో రాజయ్య తెలిపారు. మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 4న మంగళవారం కాల్వశ్రీరాంపూర్‌ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో 4, 5వ తరగతిలో ప్రవేశం కోసం ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

చిత్ర కథ



వంతెన గోడ పొడవునా రావి వృక్షాలు

రామగుండం: పునాదులను పెకిలించే బలం ఉండే రావి వృక్షాలు రామగుండం–రైల్వేస్టేషన్‌ ఫ్లైఓవర్‌ వంతెనకు ఇరువైపులా ఉన్న గోడకు ఏపుగా పెరుగుతున్నాయి. మొక్క దశలోనే ఉన్నప్పుడే వాటిని మొదళ్ల నుంచి తొలగిస్తేనే ప్రయోజనం ఉంటుందని, లేదంటే వృక్షాలుగా మారితే వంతెన రక్షణ గోడలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. సంబంధిత అధికారులు సకాలంలో స్పందించి మొక్కలను తొలగించి వంతెన రక్షణకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

చిత్ర కథ



మూలన పడ్డ 'చెత్త' రిక్షాలు

పెద్దపల్లిరూరల్‌: ఇంటింటికీ వెళ్ల చెత్తను సేకరించే రిక్షాలు గ్రామపంచాయతీ ఆఫీసుల్లో మూలనపడ్డాయి. ప్రతి పంచాయతీకి ట్రాక్టర్‌ అందుబాటులోకి రావడంతో చెత్తను సేకరించేందుకు ట్రాక్టర్‌నే వినియోగిస్తున్నారు. దీంతో రూ.వేలు వెచ్చించి చెత్తసేకరణ కోసం కొనుగోలు చేసిన రిక్షాలు నిరుపయోగంగా మారాయి. సైకిల్‌ రిక్షాల వినియోగం లేని కారణంగా అవి తుప్పు పట్టి స్క్రాప్‌గా మారుతున్నాయి. ట్రాక్టర్లను నిరంతరం వాడుతుండడంతో పంచాయతీలపై ఇం'ధన' భారం పడుతోందని చిన్న పంచాయతీల సర్పంచులు వాపోతున్నారు.

రజకుల సంక్షేమానికి ప్రాధాన్యం


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్‌: సీఎం కేసీఆర్‌ సారథ్యంలోని ప్రభుత్వం రజకుల అభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం రజకసంఘ నాయకుడు బొడ్డుపల్లి వెంకటేశ్‌ తదితరులకు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. రజకులు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో వృత్తి పనులు చేసుకునే వారికి ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ జడల సురేందర్‌, సింగిల్‌విండో చైర్మన్‌ పురుషోత్తం, నాయకుల్లు రమేశ్‌, అశోక్‌, చిట్టి శ్రీను, కుక్క కనకరాజు, వెన్నం రవీందర్‌, పల్లె మధు, శ్రీనివాస్‌, కడమంచి శివ, కుమార్‌ పాల్గొన్నారు.

ఇందిరానగర్‌ వాసులకు న్యాయం చేయండి

- కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌ సింగ్‌ రాజ్‌ఠాగూర్‌


జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న మక్కాన్‌ సింగ్‌

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా సింగరేణి ప్రభావిత గ్రామమైన 18వ డివిజన్‌ అల్లూరులోని ఇందిరానగర్‌ వాసులకు న్యాయం చేయాలని కోరుతూ కాంగ్రెస్‌ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌ సింగ్‌ రాజ్‌ఠాగూర్‌, నాయకులు, బస్తీ వాసులతో కలిసి శుక్రవారం ఆర్జీ–2 జీఎం మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరానగర్‌లో ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న ప్రజల ఇళ్ల మధ్య రహదారి వదిలి సింగరేణి వారు 30 ఫీట్లకు తగ్గకుండా రోడ్డుకు స్థలం వదిలి సింగరేణి స్థలంలో పెన్సింగ్‌ వేసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌, ఫైరింజన్‌ వాహనాలు వచ్చేలా చూడాలన్నారు. గత నెలలో పెన్సింగ్‌ వేస్తున్న వారిని బస్తీ వాసులు అడ్డుకున్నారని సూచించారు. దీనికి స్పందించిన జీఎం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి త్వరలోనే న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌ మారెల్లి రాజి రెడ్డి, మార్క రాజు, దేవనపల్లి చక్రపాణి, ఓదెలు, కేశవులు, రాజేశ్‌, కిషన్‌ నాయక్‌, మల్లారెడ్డి, బస్తీవాసులు రాకేశ్‌, కిరణ్‌, రమేశ్‌, కుమార్‌, వెంకటేశ్‌, శంకర్‌ పాల్గొన్నారు.

శాత్రాజ్‌పల్లిని జిల్లాలోనే కొనసాగించాలి


ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

మంథని: మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామాన్ని జయశంకర్‌ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్‌ నాయకులు నిరసన తెలిపారు. అధికారుల సర్వే చేసిన సమయంలో గ్రామస్తులంతా వ్యతిరేకించినా వారి అభిప్రాయాన్ని కాదని వేరే జిల్లాలో కలపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. శాత్రాజ్‌పల్లి శివారులో ముత్తారం మండలానికి చెందిన అనేక మంది రైతుల భూములు ఉన్నాయని, గ్రామాన్ని టేకుమట్లలో కలపడంతో ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేసి ఎప్పటిలాగే పెద్దపల్లి జిల్లాలోనే కొనసాగించాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌ వరందన్‌కు వినతిపత్రం అందించారు. నిరసనలో మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, నాయకులు నాగినేని జగన్‌మోహన్‌రావు, మద్దెల రాజయ్య, చొప్పరి సంపత్‌, ఏడవేన సంపత్‌, సర్పంచ్‌ తూటి రజిత తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్‌–4 పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి


వినతిపత్రం ఇస్తున్న సమితి నాయకులు

గోదావరిఖనిటౌన్‌: పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌లోని రావూస్‌ స్కూల్‌లో గ్రూప్‌–4 పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. కానీ విద్యుత్‌ అధికారులు మీటర్‌ పవర్‌ కట్‌ చేశారు. దీంతో గ్రూప్‌–4 అభ్యర్థులు కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని వెంటనే పవర్‌ సప్లై చేసి ఎగ్జామ్స్‌ రాసే అభ్యర్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరె గణేశ్‌, నాయకుడు పులి మహేశ్‌ కోరారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రావూస్‌ పాఠశాల యాజమాన్యం గోదావరిఖని నుంచి అన్నపూర్ణకాలనీకి అక్కడి నుంచి ఇక్కడికి షిఫ్టింగ్‌ల పేరిట విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. సీబీఎస్‌ఈ అనుమతి లేకున్నా తప్పుడు ప్రచారాలు చేస్తుందన్నారు. అనుమతి లేవని పలుమార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరి


సన్మానిస్తున్న ఎస్సారెస్పీ ఈఈ నాగభూషణం

సుల్తానాబాద్‌: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని ఎల్‌ఎండీ ఎస్సారెసీ ఈఈ నాగభూషణం అన్నారు. మండల కేంద్రంలోని ఎస్వీఆర్‌ గార్డెన్‌లో శుక్రవారం ఉద్యోగ విరమణ చేస్తున్న లస్కర్‌ దామోదర్‌ను ఉద్యోగ సంఘాల నాయకులు, సహచర ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరారు. కార్యక్రమంలో డీఈ మధుమతి, ఏఈ ప్రవీణ్‌రాజ్‌, వెంకట్‌ రాజిరెడ్డి, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ అధికారంలోకి వస్తే రూ.500కే సిలిండర్‌


మహిళా రైతులతో మనాలి ఠాకూర్‌

రామగుండం: కాంగ్రెస్‌ అధికారంలోకి వస్తే రూ.500కే వంటగ్యాస్‌ సిలిండర్‌ అందుబాటులోకి తీసుకొస్తామని డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌ సతీమణి మనాలి ఠాకూర్‌ అన్నారు. ఈ మేరకు శుక్రవారం అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లి, ఎగ్లాస్‌పూర్‌, గోలివాడ తదితర గ్రామాల్లో ఆమె పర్యటించారు. సాగు పనుల్లో బిజీగా ఉన్న మహిళా రైతులను కలిసి కాంగ్రెస్‌ పథకాలను వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ అంతర్గాం మండల శాఖ ప్రతినిధి గాదె సుధాకర్‌, బొబ్బిలి రాము, మల్లేష్‌, పోషం తదితరులున్నారు.

ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు సన్మానం


జ్ఞాపికలు బహూకరిస్తున్న మనోహర్‌రెడ్డి

పాలకుర్తి: బసంత్‌నగర్‌ కేశోరాం సిమెంట్‌ కర్మాగారంలో విధులు నిర్వహించి శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన 13మంది కార్మికులను పర్మినెంట్‌ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్‌ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి వారికి జ్ఞాపికలు బహూకరించారు. యూనియన్‌ ప్రధాన కార్యదర్శి దాడి మహేశ్‌, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ పర్శవేని శ్రీనివాస్‌, వర్కర్స్‌ క్లబ్‌ సెక్రటరీ ప్రసాద్‌ పాల్గొన్నారు.

ఓదెల ఎంఈవోకు సన్మానం

ఓదెల: ఎంఈవోగా ఉత్తమ సేవలు అందిస్తున్న ఆరెపల్లి రాజన్న కలెక్టర్‌ సంగీత చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నందుకు ఓదెల ఎమ్మార్సీ కార్యాలయంలో ఎస్టీయూ ప్రతినిధులు శుక్రవారం సన్మానించారు. స్టేట్‌ టీచ ర్స్‌ యూనియన్‌ మండల అధ్యక్షుడు టి.సురేశ్‌, ప్ర ధాన కార్యదర్శి రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్‌, రాష్ట్ర కార్యదర్శులు తోట రా జు, మాధవచారి, జిల్లా బాధ్యులు మహేందర్‌రెడ్డి, కుమారస్వామి, కిరణ్‌, సదయ్య, శ్రీనివాస్‌, సురేశ్‌ పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్‌

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లిలోని గాయత్రీ డిగ్రీ కాలేజీ విద్యార్థులు శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన 4, 6వ సెమిస్టర్‌ డిగ్రీ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులను గాయత్రీ విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్‌ శుక్రవారం అభినందించారు. 4వ సెమిస్టర్‌ లో కూన పల్లవి 9.39, సుల్తానా 9.21, 6వ సెమిస్టర్‌లో శైలజ 9.1, అంజలి 9.05, అశ్విన్‌ 9.04, కొలిపాక మనస్విని 9.04 జీపీఏ సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌ జె.రవీందర్‌, అధ్యాపకులు అభినందించారు.

సంక్షిప్త వార్తలు

✦చిందు కులస్తులను ఆదుకోవాలి

మంథని: రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం మారుతి కోరారు. మంథనిలో శుక్రవారం జిల్లా పరిషత్‌ చైర్మన్‌ పుట్ట మధును కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. చిందు కుల సంఘ భవనానికి 500 గజాల స్థలం కేటాయించాలని, దళితబంధు, డబుల్‌బెడ్రూం ఇళ్లు, మూడు ఎకరాల వ్యవసాయ భూమి కేటాయించాలని కోరారు. ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. రవీందర్‌, రవీందర్‌, నాగభూషణం, సాయిబాబా, శ్రీనివాస్‌, సంతోష్‌, శ్రీహరి, కనుకయ్య, లింగయ్య ఉన్నారు.

✦సీఎం కాన్వాయ్‌పై పూలు చల్లిన నేతలు

పెద్దపల్లిరూరల్‌: సీఎం కేసీఆర్‌ ప్రయాణిస్తున్న కాన్వాయ్‌పై పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గులాబీ నేతలు పూలు చల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పెద్దపల్లిలోని కమాన్‌ వద్ద ఎమ్మెల్యేతోపాటు పలు ప్రాంతాల నుంచి వచ్చిన నేతలకు బస్సులో ప్రయాణిస్తున్న కేసీఆర్‌ అందరికీ అభివాదం చేశారు.

✦రూ.లక్ష సాయం అన్ని కులాలకు వర్తింపజేయాలి

పాలకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం బీసీలోని కొన్ని కులాలకు అందిస్తున్న రూ.లక్షసాయం బీసీలందరికీ వర్తింపజేయాలని టీడీపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్‌ చేశారు. బసంత్‌నగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం 72 బీసీ కులాలు ఉన్న రాష్ట్రంలో కేవలం 14 బీసీ కులాలకు మాత్రమే లక్షసాయం వర్తింపజేయడం సరికాదన్నారు. నాయకులు కోటగిరి పాపయ్య, నగునూరి రాజయ్య, సంగెం రాజు, స్వరాజ్యం, గుండబోయిన ఓదెలు, అంకిరెడ్డి, భారతి, నర్మద, రాజ్‌కుమార్‌, సాయిచంద్‌, వెంకట్‌ పాల్గొన్నారు.

✦ఢిల్లీకి తరలిన సింగిల్‌విండో చైర్మన్లు

సుల్తానాబాద్‌ : ఢిల్లీలో ఈనెల 1, 2వ తేదీల్లో నిర్వహించే ఇండియన్‌ కోఆపరేటివ్‌ కాంగ్రెస్‌ జాతీయ సదస్సుకు ఉమ్మడి జిల్లా సింగిల్‌విండో చైర్మన్లు శుక్రవారం తరలివెళ్లారు. టెస్కాబ్‌ చైర్మన్‌ కొండూరి రవీందర్‌ రావుతో కలిసి హైదరాబాద్‌ నుంచి తరలివెళ్తున్నట్లు కేడీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్‌ శ్రీగిరి శ్రీనివాస్‌ పేర్కొన్నారు.

✦ప్రమాదాల నివారణకు ప్రత్యేకదారులు

గోదావరిఖని: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–1లో నడిచే చిన్న వాహనాల హాలేజ్‌ రోడ్డును డీడీఎంఎస్‌ వెంకన్న శుక్రవారం పరిశీలించారు. ఓసీపీల్లో ప్రమాదాల నివారణకు లైట్‌ వెహికల్స్‌ కోసం ప్రత్యేక దారులను నిర్మిస్తున్న తీరును తనిఖీ చేశారు. డంప్‌యార్డ్‌పై ఏర్పాటు చేస్తున్న సోలార్‌ ప్లాంట్‌ను ఆఫ్‌లోడింగ్‌ పని స్థలాలను పరిశీ లించారు. ఓ సీపీ–1 ప్రాజెక్టు ఆధికారి రాధాకృష్ణ, ప్రాజెక్ట్‌ ఇంజినీర్‌ శ్రీనివాస్‌, గని మేనేజర్‌ ఉదయ్‌ హరిజన్‌ పాల్గొన్నారు.

లయన్స్‌ క్లబ్‌ మండల నూతన కమిటీ ఎన్నిక


రామకృష్ణారెడ్డి

కమాన్‌పూర్‌: లయన్స్‌క్లబ్‌ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా సానా రామకృష్ణారెడ్డిని ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి ఆలయ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్‌ వెంకటేశ్వర్‌రావు, బాబురావుల సమక్షంలో కమిటీ ఏర్పాటు చేసి మండల కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి శంకర్‌, కోశాధికారిగా డాక్టర్‌ పెద్దగంధం విజయ్‌కుమార్‌, ఉపాధ్యక్షులుగా ముస్త్యాల దామోదర్‌, పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, సర్వీస్‌ చైర్మన్‌గా మచ్చగిరి రాము, సహాయ కార్యదర్శిగా తిమ్మరాజు శరత్‌కుమార్‌, బోర్డ్‌ ఆఫ్‌ డైరెక్టర్స్‌గా ఇనగంటి భాస్కర్‌రావు, రామారావు, బొల్లపెల్లి శంకర్‌గౌడ్‌, కోలేటి చంద్రశేఖర్‌, బొజ్జ రాజసాగర్‌, సభ్యులుగా గడప కృష్ణమూర్తి, వైనాల రాజు, తాటికొండ శంకర్‌, శెవ్వ శంకరయ్యను ఎన్నుకున్నారు. రామగిరి లయన్స్‌క్లబ్‌ అధ్యక్షుడు శ్రీనివాస్‌, మాజీ జెడ్పీటీసీ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

సాయిచంద్‌కు ఘన నివాళి


కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

గోదావరిఖని: తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు సాయిచంద్‌కు పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ఎంప్లాయిస్‌ అసోసియేషన్‌ ఫర్‌ మాల, మాలల సంక్షేమం ఐక్యవేదిక ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. నాయకులు మాదాసు రామ్మూర్తి, అందుగుల రాజేశం, దాసరి రాజు, బి.శ్యామ్‌, ముడుసు లక్ష్మణ్‌, ఎరుకల లక్ష్మణ్‌రావు, పులి మోహన్‌, ఎరుకల నాగరాజు, అయోధ్య రవీందర్‌, దొంత శ్రీనివాస్‌, గుమ్మడి కుమారస్వామి, బోడ సమ్మయ్య, మాలెం మధు పాల్గొన్నారు.

మార్కెట్‌ కమిటీ యార్డు స్థల కేటాయింపు కోసం తీర్మానం


తీర్మానం చేస్తున్న చైర్మన్‌ రాయలింగు

కమాన్‌పూర్‌: కమాన్‌పూర్‌ మార్కెట్‌ కమిటీ యార్డు ఏర్పాటు చేయడానికి స్థలం ఏర్పాటు కోసం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని సమావేశంలో తీర్మానం చేశారు. మండల కేంద్రంలోని ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్‌ దాసరి రాయలింగు అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ప్రస్తుతం ఏఎంసీ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతుందని, పూర్తిస్థాయిలో కార్యాలయం, యార్డు ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించాలని తీర్మానించారు. సమావేశంలో వైస్‌చైర్మన్‌ గుర్రం లక్ష్మీమల్లు, పీఏసీఎస్‌ చైర్మన్‌ ఇనగంటి భాస్కర్‌రావు, డైరెక్టర్లు పెండ్లి నారాయణ, అశోక్‌, రాజు, ఓదెలు, సంపత్‌, రమేశ్‌, స్వప్న, వేణు, లింగారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సర్కార్‌ నియంతలా వ్యవహరిస్తోంది


మాజీ ఎమ్మెల్యే విజయరమణారావును గృహ నిర్బంధం చేసిన పోలీసులు

యైటింక్లయిన్‌కాలనీ/జూలపల్లి/మంథని/సుల్తానాబాద్‌రూరల్‌/రామగుండం/కాల్వశ్రీరాంపూర్‌/ఎలిగేడు/ఓదెల: రాష్ట్ర సర్కార్‌ నియంతలా వ్యవహరిస్తోందని కాల్వశ్రీరాంపూర్‌లో అఖిలపక్ష నాయకులు వాపోయారు. సీఎం కేసీఆర్‌ ఆసిఫాబాద్‌ పర్యటన సందర్భంగా సభను అడ్డుకుంటారని ముందస్తు జాగ్రత్త చర్యగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్‌ స్టేషన్ల పరిధిలోని బీజేపీ, కాంగ్రెస్‌, ఏబీవీపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ముఖ్య నాయకులను గృహ నిర్బంధం చేశారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు.

నిరుపేదలకు ఎకరం భూమి అందజేయాలి



ఎలిగేడు: అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం ఎకరం భూమి అందజేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష డిమాండ్‌ చేశారు. ఎలిగేడు మండల కేంద్రంలో శుక్రవారం మన ఊరు మన ఉష కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బహుజన రాజ్యం వచ్చినప్పుడే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్‌ పటేల్‌, అసెంబ్లీ మహిళా కన్వీనర్‌ ఆముదాల అరుణ, అసెంబ్లీ మహిళా కోకన్వీనర్‌ దేశబోయిన అఖిల, మండల అధ్యక్షుడు సీపెల్లి కొమరయ్య, శ్రీరాంపూర్‌ మండల అధ్యక్షుడు కుమ్మరికుంట రవికుమార్‌, ఎలిగేడు మండల మహిళా కన్వీనర్‌ భూస శారద, సుల్తానాబాద్‌ మండల కోశాధికారి అల్లెపు చంద్రశేఖర్‌ పాల్గొన్నారు.